## దుర్గాదేవిగా శతకంపట్టులోని కనకదుర్గ అమ్మవారు

అనకాపల్లి, అక్టోబర్ 10, మేజర్ న్యూస్

పట్టణంలో ప్రసిద్ధి చెందిన గవరపాలెం శతకంపట్టులో కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి మహోత్సవాలలో భాగంగా గురువారం శ్రీ దుర్గాదేవిగా అమ్మవారికి అలంకరణ చేసినవారు ఉదయ గిరి చంద్రశేఖర్, ఆలయ ప్రధాన అర్చకులు భోగా పురుపు వెంకటరమణ (బాబు) ఆధ్వర్యంలో అమ్మవారికి నిత్య పూజలు, మిగతా 2లో



నేటి దినపత్రిక
ఉత్తరాంధ్ర
సూర్య
www.suryaa.com
శుక్రవారం
11-10-2024
పేజీలు 4
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

# గిట్టుబాటు ధరతో రైతులు ఆర్థిక పరిపుష్టి పొందాలి

## ధాన్యం సేకరణలో ఇబ్బందులు తలెత్తరాదు : జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం, అక్టోబర్ 10, మేజర్ న్యూస్

జిల్లాలో పండించిన ధాన్యానికి సరైన గిట్టుబాటు ధర లభించి రైతులు ఆర్థిక పరిపుష్టి చెందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో 2.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని, ధాన్యం సేకరణలో రైతులు ఇబ్బంది పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం సేకరణలో ముందస్తు ఏర్పాట్లపై జిల్లాస్థాయి ధాన్యం సేకరణ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్. శోభిక, పార్వతీపురం,సీతంపేట ఐటిడిఏల ప్రాజెక్ట్ అధికారులు అశుతోశ్ శ్రీవాస్తవ, యశ్వంత్ కుమార్ రెడ్డి లతో కలిసి ధాన్యం సేకరణపై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది రైతులకు అధిక దిగుబడి వచ్చేలా అధికారులు కృషిచేశారని, తద్వారా జిల్లాలో ధాన్యం దిగుబడి పెరిగే అవకాశం ఉందని అన్నారు.కొనుగోలు ప్రక్రియలో అధికారులందరూ సమన్వయం చేసుకుంటూ విజయవంతంగా పూర్తిచేయాలని అన్నారు. రైతులకు అవసరమైన గన్నీ సంచులు, రవాణా ఏర్పాట్లు, కొనుగోలు ప్రక్రియకు అవసరమైన పరికరాలు అన్ని సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు అనంతరం రైతులకు నగదు చెల్లించేందుకు వీలుగా ఖచ్చితత్వంతో కూడిన బ్యాంకు ఖాతాలను రైతుల నుంచి ముందుగా పొందాలని కలెక్టర్ వివరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలిగించిన ఊరుకోబోమని, మిల్లర్లకు సహకరిస్తామని, అలాగే మిల్లర్లు కూడా రైతులకు సహకరించాలని రైస్ మిల్లర్ల యజమానులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి కె.రాబర్ట్ పాల్, పౌర సరఫరాల మేనేజర్ మరియు ఇన్ ఛార్జ్ జిల్లా సరఫరాల అధికారి శ్రీనివాసులు, ఆర్.టి.ఓ ఎం.శశికుమార్, డీసీఓ పి.శ్రీరామమూర్తి, జీసీసీ డివిజనల్ మేనేజర్ వి.మహేంద్రకుమార్, సీతంపేట జీసీసీ కృష్ణ మిలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మిల్లర్ల యజమానులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం 3గంటలకే సిరిమానోత్సవం

## నీటితీరువా బకాయిలు నెలాఖరులోగా వసూలు -పకడ్బంధీగా సాగునీటి సంఘాల ఎన్నికలు -ఆర్‌ఓల సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ అంబేద్కర్

విజయనగరం బ్యూరో, అక్టోబరు 10, మేజర్ న్యూస్

శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవాన్ని 15వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పారు. అధికారులంతా తమకు అప్పగించిన బాధ్యతలను ఖచ్చితంగా, నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారులతో కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో అమ్మవారి సిరిమానోత్సవం, విజయనగరం ఉత్సవాలు, సాగునీటి సంఘాల ఎన్నికలు, నీటి తీరువా వసూలు, రేషన్ డీలర్ల రేషనలైజేషన్, పౌర సరఫరాలు, స్వీప్ కార్యక్రమం, ధాన్యం సేకరణ, ఈ క్రాప్ తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్‌తో కలిసి కలెక్టర్ సమీక్షించారు. సిరిమానోత్సవాన్ని నిర్ణీత సమయానికే ప్రారంభించేందుకు పకడ్బంధీగా ఏర్పాట్లు చేశామని కలెక్టర్ చెప్పారు. భక్తులు ఇబ్బంది పడకుండా మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభించి సాయంత్రం 5 గంటలకు ముగించేవిధంగా ప్రణాళికను రూపొందించామని, దీనిని ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. విఐపిల దర్శనాలకు కూడా నిర్ణీత సమయాన్ని కేటాయించనున్నట్లు తెలిపారు. సిరిమాను రథోత్సవంలో, ఇతర రథాల వెనుక అనుమతి ఉన్నవారు మాత్రమే పాల్గొనేలా చూడాలని, బయటవారు ప్రవేశించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వాహనదారులు ఇబ్బంది పడకుండా, పార్కింగ్ స్థలాలను అందరికీ అనుకూలంగా ఉండేవిధంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. నీటితీరువా బకాయిలు సుమారు రూ.14కోట్లు ఉందని, దీనిపై దృష్టిపెట్టి ఈ నెలాఖరులుగా పూర్తిగా వసూలు చేయాలని తాశిల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. నవంబరు 1 నుంచి జమాబందీ నిర్వహించాలని సూచించారు. సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ ఈనెల 16 నుంచీ ప్రారంభం అవుతుందని, ఎన్నికల షెడ్యూల్ ప్రకారం, నిబంధనల మేరకు పక్కాగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఎన్నికల నిర్వహణలో ఎక్కడా వివాదాలకు తావివ్వరాదని స్పష్టం చేశారు. సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించే 13 మంది తాశిల్దార్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. రేషన్ డీలర్ల రేషనలైజేషన్, ఖాలీల భర్తీ ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శాలకు అనుగుణంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు వివిధ అంశాలపై జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్ సుదీర్ఘంగా సమీక్షించారు. తాసిల్దార్లంతా తమ జాబ్ చార్ట్‌ను విధిగా పాటించాలని సూచించారు. సాగునీటి సంఘాల ఎన్నికలకు ఖచ్చితమైన ఓటర్ల జాబితాలను రూపొందించాలన్నారు. స్వీప్ కార్యక్రమంపై సమీక్షించారు. జనవరి 1, 2025 నాటికి 18 ఏళ్లు నిండేవారంతా ఓటుహక్కు పొందేవిధంగా ఓటరు జాబితాల సవరణ ప్రక్రియను మిగతా 2లో

## ఆపరేషన్ 'స్వేచ్ఛ'తో వీధి బాలలను

# తల్లిదండ్రుల చెంతకు చేర్చిన పోలీసులు

విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విజయనగరం క్రైమ్ అక్టోబర్ 10(మేజర్ న్యూస్)

తల్లిదండ్రుల నిర్లక్ష్యానికి గురై వీధుల్లో తిరుగుతున్న బాలలు, వివిధ షాపుల్లో పనులు నిర్వహిస్తున్న బాల కార్మికులను గుర్తించి, వారిని తిరిగి బడి బాట పట్టించేందుకుగాను రాష్ట్ర సిఐడి అధికారుల ఆదేశాలతో అక్టోబరు 5-10 వరకు 'ఆపరేషన్ స్వేచ్ఛ' కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా చేపట్టినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అక్టోబరు 10న తెలిపారు. 'ఆపరేషను స్వేచ్ఛ' కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పని చేస్తున్న కార్మికశాఖకు చెందిన అధికారులు, పోలీసులు మరియు ఇతర శాఖలకు చెందిన లైను డిపార్టుమెంటు అధికారులతో ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేసామన్నారు. ఈ బృందాలను పర్యవేక్షించేందుకుగాను మహిళా పోలీసు స్టేషను ఇన్స్పెక్టరు ఈ.నర్సింహమూర్తినోడల్ అధికారిగా నియమించామన్నారు. ఈ బృందాలు జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోగల ఇటుక బట్టీలు, మెకానిక్, బట్టలు, చెప్పులు, హెరిటల్స్, స్వీట్, టీ, నగల షాపులు, పుష్ కార్ట్ వెండర్స్ వద్ద పనులు నిర్వహించి బాలలను గుర్తించి, నిబంధనలు అతిక్రమించిన షాపు యజమానులపై కేసులు నమోదు చేయాలని, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగు నిర్వహించి, తిరిగి వారిని బడి బాట పట్టించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించామన్నారు. ఈ బృందాలు ఈ నెల 5 నుండి 10 వరకు జిల్లాలోని విజయనగరం పట్టణం, కొత్తవలస, ఎల్. కోట, బొబ్బిలి, తెర్లాం, నెల్లిమర్ల, వేపాడ, రామభద్రపురం, జామి, బాడంగి, ఎస్.కోట, చీపురుపల్లి, గరివిడి, రాజాం, ఆర్.ఎ.వలస, సంతకవిటి, వంగర మండలాల్లో వివిధ షాపుల్లో దాడులు నిర్వహించి, పనులు నిర్వహిస్తున్న బాలలను గుర్తించి, వారిని పనుల్లో పెట్టుకున్న షాపు యజమానులకు, తల్లిదండ్రులకు కౌన్సిలింగు నిర్వహించి, వారిని చదివించాలని, వారి జీవితాలను నాశనం చేయవద్దని, వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరామన్నారు. వీధి బాలలను తిరిగి బడి బాట పట్టే విధంగా చర్యలు చేపట్టాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని షాపు యజమానులు, తల్లిదండ్రులను హెచ్చరించామన్నారు. బాలలను పనుల్లో పెట్టుకున్న షాపు యజమానులకు కార్మిక శాఖాధికారులు నిబంధనల మేరకు జరిమానాలు విధించారని జిల్లాఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

## 14, 15 తేదీల్లో విజయనగరంలో జరిగే

# పైడితల్లి అమ్మవారి ఉత్సవాలకు రండి

విజయనగరం బ్యూరో, మేజర్ న్యూస్

ఈనెల 14, 15 తేదీలల్లో విజయనగరంలో జరిగే పైడితల్లి అమ్మవారి తోల్లేళ్లు, సిరిమానోత్సవం కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోపాటు క్యాబినెట్ సహచరులు అందరినీ ఆహ్వానిస్తూ వారికి రాష్ట్రమంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విజయనగరం ఎంపీ, ఎమ్మెల్యే కలిశెట్టి అప్పల నాయుడు, పూసపాటి అతిథి విజయలక్ష్మి గజపతిరాజులు ఆహ్వాన పత్రికలు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పైడితల్లి అమ్మవారి ఉత్సవాలను రాష్ట్ర పండుగ గుర్తించిన నేపథ్యంలో అధికారికంగా మొట్టమొదటిసారిగా రాష్ట్రప్రభుత్వం రాష్ట్ర ఉత్సవంగా జరుపుతున్న మిగతా 2లో

## ధర్మాన కృష్ణదాస్ అనే నేను..

# నాలుగోసారి జిల్లా వైసీపీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకారం



నరసన్నపేట, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్

నరసన్నపేట వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టిన మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్, శ్రీకాకుళం పార్లమెంటరీ పార్టీ పరిశీలకులుగా మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, డాక్టర్ సెల్ అధ్యక్షులుగా డాక్టర్ సిదిరి అప్పలరాజు. సాధారణ ఎన్నికలు అనంతరము నరసన్నపేటలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో వీరు గురువారం బాధ్యతలు స్వీకరించారు. వైసీపీ కార్యకర్తలకు కొండంత అండ వైసీపీ నాయకులు అందజేస్తారని, దాడులు ప్రతి దాడులతో భయపెట్టాలని కూటమి నాయకులు ప్రయత్నం చేస్తున్నారని జగన్మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమాన్ని అభివృద్ధిని అందజేశామని, జిల్లాలో పోర్టు నిర్మాణ పనులు ప్రారంభించి పెద్ద ఎత్తున నిర్వహించామని, జిల్లా అభివృద్ధిపై దృష్టి సారించాలని కేంద్రమంత్రికి, రాష్ట్రమంత్రికి సూచించిన మాజీ మంత్రి అప్పలరాజు, వైసిపి కార్యకర్తలకు ఒక్క ఫోన్ కాల్ దూరంలో నాయకులు ఉంటారని మిగతా 2లో

## భీమిలి మండలంలో

# ఫ్రీ హోల్డ్ భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్

విశాఖపట్నం, అక్టోబర్ 10 మేజర్ న్యూస్

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ గురువారం సాయంత్రం భీమిలి మండలంలో పర్యటించారు. ఈ క్రమంలో రెవెన్యూ అధికారు లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిస్థితిని గమనిం చారు. ఫ్రీ హోల్డ్ భూములను పరిశీలించారు. మండల పరిధిలోని అన్నవరం గ్రామంలోని పరిస్థితిని సమీక్షించిన ఆయన అక్కడి రైతులతో మాట్లాడారు. రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. రైతుల నుంచి పలు కోణాల్లో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట స్థానిక తహసీల్దార్ రామారావు, సర్వేయర్లు ఇతర అధికారులు ఉన్నారు.

## బాల్యం విద్యాభ్యాసంలో

# అధ్యాపకులు వినూత్న బోధన చేపట్టాలి

## జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ

విశాఖపట్నం, అక్టోబర్ 10

విశాఖ నగరంలో గల బాల్యం విద్యా కేంద్రాల్లో బాల్యం విద్యార్థినీ విద్యార్థులను ప్రాథమిక విద్యకు సంసిద్ధం చేసేలా వినూత్నమైన పద్ధతిలో సృజనాత్మకత కలిగేలా బాల్యం అధ్యాపకులు విద్యా బోధన చేపట్టాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ పేర్కొన్నారు. గురువారం ఆయన రేసపువానిపాలెం జీవీఎంసీ బాల్యం మిగతా 2లో

# నూకాంబిక దర్శించిన జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

అనకాపల్లి, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్

ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు భాగంగా గురువారం శ్రీ చక్ర మెరుపునకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. శ్రీ నూకాంబిక అమ్మవారిని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి దర్శించుకున్నారు. ముందుగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల ఆశీర్వచనం అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు దాడి జైవీర్ అమ్మవారు చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఉచిత భోజనం విరాళా దాతలు రొంగలి శ్రీనివాసరావు తారకేశ్వరి, కర్రీ మహాలక్ష్మి నాయుడు అనూష దంపతులు సహకారంతో భక్తులకు అన్న సమారాధాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎన్.సుజాత, డిప్యూటీ తహసీల్దార్ శ్రీరామ్మూర్తి, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

బడుగు, బలహీన వర్గాల ఐక్యతాగళాన్ని 'కలం'తో వినిపిస్తూ..
సంచలన దినపత్రికగా వెలుగొందుతున్న
నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు విలేకరులు కావలెను.
ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఖాళీగా వున్న ప్రాంతాలు మండలాల్లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు కావలెను.

ఖాళీగా వున్న ప్రాంతాలు, మండలాలు ఇవే..
మునగపాక, కశింకోట, అచ్యుతాపురం, ఎస్.రాయవరం
కోటవురట్ల, మాకవరపాలెం, రోలుగుంట, చీడికాడ

ఆసక్తి కలిగిన అభ్యర్థులు సంప్రదించాల్సిన నెంబర్లు:
ఉత్తరాంధ్ర బ్యూరో ఎం.ఎస్.రావు : 7207720737, ఉమ్మడి విశాఖ బ్యూరో వీ.ఎ.రావు : 9618128969,
విశాఖ యూనిట్ సీఈఓ ఎం.రవీంద్రనాయుడు : 9848238376,
అనకాపల్లి జిల్లా బ్యూరో ఇన్‌చార్జ్ జి.వి.ఎస్.రవికుమార్ : 8555923336

సూర్య
డోర్ నెం. 50-109-4, ఈనాడు పాత కార్యాలయం గేటు ఎదుట రోడ్డు
సీతమ్మధార, విశాఖపట్నం- 530013

## దుర్గాదేవిగా శతకంపట్టులోని కనకదుర్గ అమ్మవారు

(మొదటి పేజీ తరువాయి)

అభిషేకములు నిర్వహించారు. రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఛైర్మెన్ పీలా గోవింద సత్యనారాయణ ఆర్థిక సహకారంతో మాల ధారణ చేసిన భవానీ భక్తులకు నవరాత్రి పది రోజులు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. దుర్గాష్టమి సందర్భంగా ఆలయ శాశ్వత చైర్మన్ కాండ్రేగుల నాయుడు భాగ్యలక్ష్మి, ప్రముఖ వ్యాపారవేత్త మళ్ల జగ్గప్పారావు, మోహిని దేవి దంపతుల ఆర్థిక సహకారంతో సుమారు 7000 మంది ముత్తైదువులకు వాయినాలు (అమ్మవారి పసుపు, కుంకుమ, గాజులు, జాకెట్ ముక్క, ప్రసాదం) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత చైర్మన్, ఆలయ నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు, ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఉత్సవ కమిటీ చైర్మన్ భీమరశెట్టి వరాహ నూకరాజు, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, శ్రీ గౌరీ పరమేశ్వరి కమిటీ, శ్రీ గౌరీ పరమేశ్వరి ప్రజా టెంట్ హౌస్, శ్రీ మరిడమాంబ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం 3గంటలకే సిరిమానోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించాలని, దీనికోసం యువతను చైతన్య పరచాలని సూచించారు. రేషన్ దుఖానాల రేషనలైజేషన్, ఖాళీల భర్తీకి మార్గదర్శకాలను వివరించారు. ధాన్యం సేకరణ ప్రక్రియ కోసం చేయాల్సిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. తగ్గింపు ధరలపై టమాటా, నిత్యావసరాల పంపిణీకి ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఆన్‌లైన్ ద్వారా ఇసుక సరఫరా విధానాన్ని వివరించారు. జిల్లాలో ఇసుక కొరత రాకుండా అక్టోబరు 15న కొత్తగా రెండు రీచ్‌లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. చీపురుపల్లిలో ఇసుక స్టాక్ పాయింట్‌ను ప్రారంభిస్తామని జెసి తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఎస్‌డి అనిత, ఎస్‌డి సిలు ప్రమీల, మురళీకృష్ణ, జోసెఫ్, సుధారాణి, ఆర్‌డిఓలు డి.కీర్తి, బి.వెంకట సత్యవాణి, వివిఎస్‌ఎస్ రామ్మోహన్, జెడిఏ విటి రామారావు, డిఎస్ఓ మధుసూదనరావు, డిఎం మీనాకుమారి, ఇరిగేషన్ ఇఇ వెంకటరమణ, తాసిల్దార్లు, డిటిలు పాల్గొన్నారు.

## 14, 15 తేదీల్లో విజయనగరంలో జరిగే ..

(మొదటి పేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రిని క్యాబినెట్ సహచరులను అందరినీ రావాల్సిందిగా మంత్రి, స్థానిక ఎంపీ, ఎంఎల్ఏ కోరారు. ఈరోజు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ , ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు విజయనగరం శాసనసభ్యులు విజయలక్ష్మి గజపతిరాజు లతో కలిసి మంత్రులందరికీ ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఉత్తరాంధ్రలో అతిపెద్ద పండుగైన పైడితల్లి అమ్మవారి ఉత్సవాలలో పాల్గొని ఆ అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా వారందరికీ విజ్ఞప్తి చేశారు.

## ఆపరేషన్ 'స్వేచ్ఛ'తో వీధి బాలలను..

(మొదటి పేజీ తరువాయి)

ఏ సమయంలో ఏ అవసరం వచ్చినా సంప్రదించాలని కార్యకర్తల సంక్షేమమే నాయకుల బాధ్యతని మాజీ స్పీకర్ తమ్మినేని అన్నారు . జగన్మోహన్ రెడ్డి తనపై ఉంచిన బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ పార్టీని నాయకులను సమన్వయం చేసుకుంటూ నిర్మాణాత్మక ప్రతిపక్షముగా వ్యవహరిస్తూ జిల్లా రాష్ట్ర అభివృద్ధిలో తమ వంతు భాగస్వామ్యంనిర్వహిస్తామని, కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా పార్టీ నిర్ణయాలను ముందుకు తీసుకెళ్తామని కృష్ణ దాస్ అన్నారు. రానున్న ఎన్నికలలో పార్టీని సమాయత్తం చేసేందుకు నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు తీసుకెళ్లవలసిన గురుతర బాధ్యత వీరిపై ఉంది. జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గాల నుంచి హాజరైన మాజీ ఎమ్మెల్యేలు, తాజా ఎమ్మెల్సీలు ఎంపీపీలు నాయకులు పాల్గొన్న ఈ సమావేశంలో కూటమి ప్రభుత్వం పనితీరు పట్ల విమర్శలు కి పెట్టారు. జగనన్న అందించిన సంక్షేమ పథకాలు పేదల అభివృద్ధి పక్కకు పెట్టి కూటమి ప్రభుత్వం పేదలు నడ్డి విరుస్తుందని, పెరిగిన ధరలను అదుపు చేయలేక సామాన్యుల బతుకులను ముంచుతుందని, వైసీపీ కార్యకర్తలు నాయకులపై దాడులు తప్ప నాలుగు నెలల పాలనలో చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం సాధించింది ఏమీలేదని, కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిన కూటమి నాయకులు అక్రమ మధ్యమ వ్యాపారము ఇసుక దోపిడీలపై దృష్టి సారించి ప్రజాపాలన తుంగలోకి తొక్కారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ పిరియా విజయ సాయిరాజ్, మాజీ ఎమ్మెల్యేలు గొర్లె కిరణ్ కుమార్, రెడ్డి శాంతి, టెక్కలి ఇంచార్జ్ పేరాడ తిలక్ వైసీపీ జిల్లా నాయకులు, ఎంపీపీలు జడ్పిటిసిలు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

## బాల్యం విద్యాభ్యాసంలో ..

(మొదటి పేజీ తరువాయి)

విద్యా కేంద్రంలో బాల్యం విద్యా బోధన అభ్యాస సామాగ్రి తయారి పై అక్టోబర్ 9, 10 తేదీల్లో రెండు రోజులు బాల్యం అధ్యాపకుల కొరకు నిర్వహించిన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ 2024 – 2025 ఆర్థిక సంవత్సరంనకు గాను బాల్యం విధ్యా కేంద్రాలలో నమోదు అయిన 3 నుంచి 5 సంవత్సరాల వయస్సు ఉన్న విధ్యార్థిని విధ్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం లో ఆటలు మరియు పాటలు తో కూడిన విధ్యా భోదన అందించేందుకు గాను భోధనా అభ్యాస సామగ్రి తయారు చేసేందుకు గాను ప్రణాళిక సదస్సు అక్టోబర్ 9 మరియు 10 తేదిలలో రేసపువాని పాలెం జి.వి.యం.సి బాల్యం విధ్యా కేంద్రములో 37 బాల్యం విధ్యా కేంద్రాల నుంచి బాల్యం అధ్యాపకులతో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశ్యం తక్కువ ఖర్చుతో విధ్యార్థులకు ఉత్తమమయిన, ఆకర్షితమైన పూర్వ ప్రాథమిక విద్యను అందిచే బోధనా సామాగ్రి తయారు చేసి అందిచటం మరియు తయారు చేసిన సదరు టీచర్ లెర్నింగ్ మెటీరియల్ ఒక కేంద్రం నుంచి వేరే కేంద్రము నకు మార్పిడి పద్దతిలో తీసుకొని 3 నుంచి 5 సంవత్సరాల వయస్సు ఉన్న విధ్యార్థినీ విధ్యార్థులకు ఆహ్లాదకరమైన వినుత్నమయిన పద్దతిలో భోదన అందించి ప్రాథమిక విధ్యకు సంసిద్ధం చెయ్యడం ఈ కార్యక్రమంలో వివరించడం జరిగిందన్నారు. బాల్యం విధ్య కేంద్రాలలో విద్యార్థిని విద్యార్థులకు భోదనా పరంగా ఈ కార్యక్రమం చాలా సహాయ పడుతుందని ఆయన తెలిపారు. ఇదే కాకుండా చిన్న పిల్లలు మొబైల్ ఫోన్ మరియు టీవీ లకు ఆకర్షితులు కాకుండా వారిలో పూర్వ ప్రాథమిక విద్య పై సృజనాత్మకత పెరిగే విధముగా విద్యా బోదన చేపట్టాలని బాల్యం అధ్యాపకులకు తెలియపరుస్తూ, బాల్యం విద్యార్థినీ విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దే విధంగా విద్యను బోధించాలని అదనపు కమిషనర్ వారికి ఆదేశించారు. అనంతరం బాల్య అధ్యాపకులు తయారుచేసిన టీచర్స్ లెర్నింగ్ మెటీరియల్ను తిలకించి పరిశీలిస్తూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ బాల్యం విద్యా పథకం సహాయకులు ఆవుపాటి మోహన్ కుమార్, పలువురు బాల్యం అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు కొట్టిక్కి విద్యార్థిని ఎంపిక

రామభద్రపురం, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:

జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, కొట్టిక్కిలో 10వ తరగతి చదువుతున్న రొంగలి మౌనిక యస్ జి.ఆఫ్ అండర్–19 సౌఫ్టి బాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని ప్రతిభ కనపరచి, జాతీయ స్థాయికి ఎంపిక అయినట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు బొత్స రత్న కిశోర్ తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరే షన్ ఆధ్వర్యంలో ఇటీవల ఏలూరు జిల్లా పెదవేగి లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో విజయనగరం జిల్లా తరుపున పాల్గొన్న రొంగళి మౌనిక అత్యంత ప్రతిభ కనపరచిన కారణంగా వచ్చే నెల గుజరాత్‌లో జరుగబోయె జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొన బోయే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జట్టు లో చోటు సంపాదించు కోవడం జరిగింది. ఈ విద్యార్థిని తండ్రి తిరుపతి రావు ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి మౌనికను విజయనగరం జిల్లా అండర్–19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి . పి కృష్ణ రామభద్రపురంజడ్పీటి సి అప్పికొండ సరస్వతి అప్పికొండ అనురాధ సర్పంచ్, కొట్టిక్కి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ రావాడ భాస్కరరావు, అభినందనలు తెలియజేశారు.

## గ్రంథాలయానికి పోటీ పరీక్షల పుస్తకాలను అందజేసిన ఎల్.వి.ఆర్ డిగ్రీ కళాశాల

నరసన్నపేట, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:

నరసన్నపేట పట్టణంలోని ఎల్వీఆర్ డిగ్రీ కళాశాల యాజమాన్యం అధ్యాపక బృందం పోటీ పరీక్షలకు ఉపయోగపడే వివిధ పుస్తకాలను నరసన్నపేట గ్రంథాల యానికి అందజేశారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులకు ఈ పుస్తకాలు ఎంతగానో ఉపయో గపడతాయని, స్వచ్ఛందంగాఎల్వీఆర్ డిగ్రీ కళాశాల వారు అందజేసి, నిరుద్యోగులు ఉద్యోగాల సాధనలో తమ వంతుసహకార అందించడం గొప్ప విషయమని గ్రంథాలయ కార్యదర్శి అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో చదువుతోపాటు కాంపిటీషన్ పరీక్షలకు ప్రిపరేషన్ కొనసాగించాలని, వివిధ పోటీ పరీక్షలకు అమితమైన పోటీ ఉందని ఉద్యోగ సాధనలో కృతార్థులు కావడానికి అవసరమైన పుస్తకాలను చదవడం ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ సాధనలో లబ్ధి చేకూరుతుందని, సంబంధించిన సిలబస్‌ను విద్యార్థులు తెలుసుకొని వాటిపై ప్రిపరేషన్ కొనసాగించాలని కళాశాల ప్రిన్సిపల్ ఎం. ప్రసాద్ రావు సూచించారు. కళాశాల అధ్యాపకులైన పి. మోహన్ రావు, వై.రాంబాబు గ్రంథాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక దిగ్గజానికి భగత్ సింగ్ ట్రస్ట్ నివాళి

కొత్తూరు, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:

భారత పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటాకు స్థానిక భగత్ సింగ్ ట్రస్ట్ సభ్యులు కొత్తూరు లో నివాళులు అర్పించారు. మానవతావాది రతన్ టాటా మృతి భారత పారిశ్రామిక రంగానికే కాకుండా సమాజ సంక్షేమాన్ని కాంక్షించే ప్రతిఒక్కరికీ తీరని లోటని భగత్ సింగ్ ట్రస్ట్ సభ్యులు నివాళులు అర్పించారు. స్థానిక గోగుల రామారావు నాయుడు కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.భగత్ సింగ్ ట్రస్ట్ ఏర్పా టు చేసిన సంస్మరణ సభ లో విశ్రాంత హెచ్ యం ఎద్దు గోపాల దాసునాయుడు మాట్లాడుతూ ఆర్థిక ప్రగతి మానవత్వాన్ని అద్దిన అరుదైన పారిశ్రామిక వేత్త రతన్ టాటా ని ఆయన కొనియాడారు. సమాజ హితుడు గా తాత్వికత, దార్శినిక కార్యాచరణ ప్రజా సంక్షేమన్ని కాంక్షించే ప్రతిఒక్కరికీ ఆదర్శమన్నారు. విశ్రాంతి ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు శెట్టి భానోజీరావు మాట్లాడుతూ పారిశ్రామిక ప్రగతికి మానవీయ కోణాన్ని అద్దిన మానవతావాది, దార్శినికుడుఅని ఆయన పేర్కొన్నారు.ట్రస్ట్ సభ్యులు సంతోష్ కుమార్ శాంత్రో మాట్లాడుతూ రతన్ టాటా విజన్ వినడానికి చాలా స్ఫూర్తి దాయకంగా ఉందని, అసాధారణ మైన వ్యాపారం, ధాత్రుతుత్వ వారసత్వాన్ని విడిచి పెట్టి వెళ్లి పోయారాని అన్నారు. భారత్ లో ఆధునిక వ్యాపార నాయకత్వం మార్గ దర్శకత్వ నాయకత్వం చేయడం లో కీలక పాత్ర పోషించారని అన్నారు.కార్యక్రమంలో శెట్టి భానోజీరావు , గోగుల బుజ్జి , పొగిరి రవి , పెద్దిన రామానుజం ,సీపీయం నేత సిర్ల ప్రసాదరావు తదితరులు పాసల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యం పై అవగాహన

మెలియాపుట్టి, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్

ఆరోగ్యమే మహాభాగ్యమని అందుకే ప్రస్తుత సమయంలో సంపూర్ణ ఆరోగ్యం గురించి ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలని రాజయోగి బి కె. మంజునాథ్ కోరారు. గురువారం మెలియా పుట్టి మండలం చాపర త్రిలోభ వన్‌లో సంపూర్ణ ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ సంతోషకరమైన జీవితంతో పాటు ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు గాను చేయవలసిన కార్యక్రమాలు గురించి వివరించారు. అలాగే ఈ నెల 27వ తేదీ వరకు చాపర, హీర మండలం, కొత్తూరు ,ఎల్.ఎన్. పేట, పాతపట్నం కొరసవాడ గ్రామాలలో వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ అవగాహన సదస్సులో ప్రతి ఒక్కరు పాల్గొని సంతోషకరమైన జీవితముతో పాటు సంపూర్ణ ఆరోగ్యం పొందాలని కోరారు. ఆయనతోపాటు బి కె.సుధ, బి.కె.నీరజ,ఉన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించండి

మెలియాపుట్టి, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్

ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని మెలియాపుట్టి ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాలలో వీధి దీపాల నిర్వహణ, పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో పరిశుభ్ర వాతావరణం కనిపించాలని అన్నారు. ఈ సమావేశంలో చింతల అప్పారావు శివాజీ, మోహన్,నాగమణి, వనజాక్షి కార్యదర్శులు పాల్గొన్నారు.

## మెకానికులకు టూల్ కిట్లు పంపిణీ

మెలియాపుట్టి, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్

మెలియాపుట్టి ఎంపీడీవో కార్యాల యంలో బోర్ మెకానిక్ లకు టూల్ కిట్లను ఎంపీడీవో ఎన్. ప్రసాద్ పండ గురువారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ బోర్ మెకానిక్‌లకు అవసరమైన టూలికిట్లు ప్రభుత్వం అందిస్తున్నారు అ న్నారు. బోర్లు మరమతులకు గురైతే వెంట నే మరమ్మతులు చేయాలన్నారు. మండల ములో త్రాగునీటి సమస్య రాకుండా బోర్ మెకానికులు చూడాలన్నారు. ఆయనతోపాటు సీనియర్ అసిస్టెంట్ తిరుపతిరావు, రోహిణి పతి, సింహాచలం, మురళి తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గ స్థాయి రైతు సేవా సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

బొబ్బిలిరూరల్, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్

బొబ్బిలి సబ్ డివిజన్‌లో గల బొబ్బిలి, తెర్లాం, బాడంగి మరియు రామభద్రపురం మండలాల రైతు సేవ కేంద్ర సిబ్బంది కి రైతు సేవ కేంద్రం, విజయనగరం వారిచే గురువారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రాల నిర్వాహణ, పంటల నమోదు మరియు ఈ కెవైసీ, ఖరీఫ్ సీజన్ లో పంటల సస్య రక్షణ, ఎరువుల యాజమాన్యం, వరి పంట కొనుగోలు కేంద్రాల నిర్వాహణ ,ప్రకృతి వ్యవసాయం, సమాచార హక్కు చట్టం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ మజ్జి శ్యాం సుందర్, వ్యవసాయ్ అధికారి మడక సూరినా యుడు,బాడంగి, తెర్లాం, రామభద్రపురం మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## సత్య సాయి బాబా ఆశీస్సులు తీసుకుంటున్న స్వర్గీయ రతన్ టాటా

బొబ్బిలి, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్

స్వలాభం గురించి ఆలోచించకుండా భగవాన్ సత్య సాయి బాబా స్ఫూర్తితో తనకు వచ్చిన సంపాదనలో 30% సమాజ సేవకు కేటాయిస్తూ మంచి మనసున్న వ్యాపారవేత్తగా చివరి క్షణం వరకు మనసున్న మారాజుగా బ్రతికిన శ్రీ రతన్ టాటాను పలువురు అభిమానులు గుర్తు చేసుకున్నారు. ఈ మేరకు బొబ్బిలి లోని పలువురు సాయిబాబా భక్తులు ఈ విషయాన్ని నెమరు వేసుకున్నారు.

## భౌతికాయనికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్

బొబ్బిలి పట్టణానికి చెందిన వైసీపీ నాయకుడు సత్యనారాయణ గుప్తా ఆరోగ్యం క్షీణించడంతో బుధవారం తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు గారు గురువారం ఆయన భౌతికాయనికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన ఆత్మకు శాంతి కలగాలని తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుటుంబస్తులను పరామర్శించి వారిలో మనోధైర్యాన్ని నింపారు.

## భారత రత్నం..రతన్ టాటాజి కి పలువురు ఘన నివాళులు

బొబ్బిలి, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:

వ్యాపారం, దాతృత్వం లో స్థిరమైన ముద్ర భారత దేశ రత్నం..రతన్ టాటాజీ అని వ్యాపారం ,దాతృత్వంలో ఆయనది చెరిగి పోని ముద్రని కారుణ్య ఫౌండేషన్ చైర్మన్, రోటరీ జిల్లా చైర్మన్ జె సి రాజు అన్నారు. గురువారం స్థానిక గాంధీ బొమ్మ కూడలిలో రతన్ టాటా జి కి నివాళులు అర్పించే కార్యక్రమాన్ని కారుణ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి టి డి పి ఫ్లోర్ లీడర్ గెంబలి శ్రీనివాసరావు, కారుణ్య చైర్మన్ జె సి రాజు పూల మాలలు వేసి కొవ్వొత్తులు వెలిగించి టాటాజీ మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని తెలియచేసారు. ఈ సందర్భంగా జె సి రాజు మాట్లాడుతూ ఆయన సేవలు ప్రపంచములో ఎందరికో స్ఫూర్తి దాయకం అని ఎంతోమంది పారిశ్రామిక వేత్తలకు మార్గదర్శకుడని అన్నారు. విలువలు కలిగిన మానవతావాది, గొప్ప దూరదృష్టి ఉన్న దార్శనికుడు వ్యాపార రంగంలో చిరస్మరణీయుడు రతన్ టాటా అని అన్నారు. ప్రపంచం మెచ్చిన పారిశ్రామిక దిగ్గజం, అత్యంత ప్రతిభా శాలి అయిన పారిశ్రామిక వేత్త ,విలువలతో కూడిన వ్యాపారానికి చిరునామా టాటాజీ అని ఆయన మరణంతో దేశ పారిశ్రామిక రంగంలో ఒక శకం ముగిసిందన్నారు. ఉపాధి కల్పనలో దేశ నిర్మాణాభివృద్ధిలో దాతృత్వంలో ఆయన కు ఆయనే సాటి అని అన్నారు. ఆయన మరణం దేశానికి , దేశాభివృద్ధికి, ఉపాధి రంగానికి తీరని లోటని అన్నారు. ఆయన సంపాదనలో 65శాతం దాతృత్వానికి కేటాయించి పేదవాడి జీవన ప్రమాణ స్థాయి పెరుగుదలే దేశాభివృద్ధిని నమ్మిన నిరాడంబర జీవి రతన్ టాటా జి అని అన్నారు. హాజరైన సభ్యులంతా ఆయనకు శ్రాద్ధంజలి ఘటించారు. కార్యక్రమంలో కారుణ్య రోటరీ సంస్థల సభ్యులు శివ కాంత్, కె రామకృష్ణ, కృష్ణ మోహన్, హమీద్, మీసాల ప్రసాద్,ఉపాధ్యాయులు, ప్రజలు పాల్గొన్నారు.

## యువత క్రీడలపై శ్రద్ధ తీసుకొని - వ్యసనాలకు దూరంగా ఉండాలి

### షటిల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన డిఎస్పీ శ్రీనివాసరావు

బొబ్బిలి, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:

ఇవాళ బొబ్బిలి లో షటిల్ టోర్నమెంట్ గురువారం బొబ్బిలి డిఎస్పీ పి. శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ లో40 బ్యాచ్ లు పాల్గొంటున్నాయి.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథిగా పాల్గొన్న బొబ్బిలి శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారకుండా ఉండాలి అంటే చదువుతో పాటు ఇటువంటి ఆటలపోటీలు ఉండాలని పొగాకు, గుట్కా వంటి వాటికి బానిసలుగా తయారు కాకుండా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమములో భాగంగా మరొక అతిథిగా పాల్గొన్న సిఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈమధ్య పోలీసు సంకల్పం అనే కార్యక్రమము ఏర్పాటు చేసిన ట్లు గుర్తు చేశారు. ఇటువంటి టోర్నమెంట్ లు ఏర్పాటు చేసిన సురేష్ మాస్టారు & టీమ్‌కి అభినందనలు తెలియచేశారు. ఈ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు రూ. 5000 ప్రథమ బహుమతి, రూ.3000 రెండవ బహుమతి, రూ. 2000 మూడవ బహుమతిగా నిర్ణయించినట్లు తెలిపారు. ఇంకా మెమోంటో లు కూడా ఉంటాయని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ బెల్ట్ అధ్యక్షుడు ఎస్. వి. రమణ మూర్తి, ఉపాధ్యాయులు వంజరాపు కృష్ణమూర్తి, టోర్నమెంట్ కోచ్ లు ,ప్లేయర్స్ పాల్గొన్నారు.

## పల్లె పండగ పేరుతో గ్రామీణ రహదారుల అభివృద్ధి

### 14వ తేదీ నుండి 21వ తేదీలోగా పనులకు భూమి పూజ: ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

నరసన్నపేట, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 14వ తేదీ నుండి నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమంలో చేపట్టవలసిన పనులు వివరాలు, నిధుల వినియోగము అవసర మైన పనుల గుర్తింపు మొదలగు విషయా లపై చర్చించేందుకు కత్తిరవానిపేట క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి నియోజకవర్గంలోని నాలుగు మండలాల డీఈలు, ఎంపీడీవోలు, ఏఈలు, ఏపీఓలుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ నిధుల నుండి నియోజకవర్గానికి 24 కోట్ల రూపాయలు మంజూరుచేసిందని, గ్రామీణ రహదారుల అభివృద్ధి కొరకు నియోజకవర్గానికి మంజూరైన 24 కోట్ల రూపాయల నిధులతో గ్రామాల మధ్య ఉన్న రహదారులు అభివృద్ధి, గ్రామాలలోని అంతర్గత రహదారుల అభివృద్ధి , సీసీ రోడ్ల అభివృద్ధి డ్రైనేజీ పనుల నిర్వహణ, మొదలగు అంశాలను అధికారులు గుర్తించి తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పల్లె పండుగ పేరుతో14వ తేదీ నుండి 21వ తేదీ వరకు ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమంలో పనులకు భూమి పూజ కార్యక్రమంతో ప్రారంభించి డిసెంబర్ నెలలోగా పనుల పూర్తి చేయడం లక్ష్యంగా పనిచేయాలని శాసనసభ్యులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల అధికారులు పాల్గొన్నారు.

## సోలార్ పవర్‌పై అవగాహన సదస్సు

నరసన్నపేట, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:

నరసన్నపేట విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో గృహ వినియోగదారులకు పీఎం సూర్య ఘర్ సోలార్ రూట్ టాప్ ఎనర్జీ అంశంపై అవగాహన సదస్సును విద్యుత్ శాఖ డిప్యూటీ ఈ ఈ, కె ఇందిర ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వినియోగదారులకు సోలార్ పవర్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఉన్న లాభాలను వివరిస్తూ, గృహ వినియోగ అనంతరము విద్యుత్తును తిరిగి విద్యుత్ సంస్థల కొనుగోలు చేస్తాయని, దీనిద్వార ఆదాయం పొందవచ్చునని సూచించారు. ఈ అవగాహన సదస్సులో యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్‌డి శ్రీనివాస్ రెడ్డి పాలొని సోలార్ పవర్ ఏర్పాటుకు బ్యాంకులో ఆర్థిక సహాయం అందజేస్తాయని, ప్రభుత్వం కల్పించే.ఈ అవకాశాన్ని విని యోగదారులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది వినియోగదారులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం: ధర్మాన కృష్ణ చైతన్య

### – కార్యకర్తలకు ఒక్క ఫోన్ కాల్ దూరంలో నాయకులు

నరసన్నపేట, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:

దేశ చరిత్రలోనే నీతి నిజాయితీలతో పేదల అభివృద్ధి ధ్యేయంగా పనిచేసిన ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచారని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి వైసిపి కార్యకర్తలపై నాయకులపై ప్రతీకారదాడులు చేయడం, నేరారోపణలతో భయభ్రాంతులకు గురి చేయడం చేస్తుందని, అయినా కార్యకర్తల మనో బలంతో వాటిని ఎదుర్కొంటున్నారని కృష్ణ చైతన్య అన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న కృష్ణ చైతన్య ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్ష నేతలు కార్యకర్తలపై తప్పుడు కేసులు నమోదు అవుతున్నాయని, హత్యా రాజకీయాలపై ప్రస్తుత ఎమ్మెల్యే మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని, హత్య రాజకీయాలు నేర్పిందే టిడిపి ప్రభుత

## హనుమంతువాకలో మహా అన్నదానం

ఆరిలోవ, అక్టోబర్ 10, మేజర్న్యూస్:

జీవీఎంసీ, 9వ వార్డు హనుమంతువాక న్యూ ట్రెండ్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా దేవి శరన్న నవరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ ప్రతిరోజు అమ్మవారికి అభిషేకములు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం అన్నదాన కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా 9వ వార్డు టిడిపి ఇన్చార్జ్ , విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరు గోవింద్ అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి భక్తులకు ఆయన చేతుల మీదుగా అన్నదాన ప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా న్యూ ట్రెండ్ యూత్ సభ్యుడు పట్నాల శ్యామ్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలగా అమ్మవారి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నామని అన్నారు. అమ్మవారి నవరాత్రులలో భాగంగా శుక్రవారం దీపారాధన, సోమవారం అమ్మవారి నిమజ్జన కార్యక్రమంలో డప్పులు, డీజే, డాన్సులతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అనుపు కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు, భక్తులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాని, గోపాల్, కోటి, హరి, సుధాకర్, ఆకాష్, సంపత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

### -జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ పిలుపు

అనకాపల్లి ప్రతినిధి, అక్టోబరు 10, మేజర్న్యూస్:

ప్రతి ఒక్కరు వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణణ్ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టరు స్థానిక ఎన్ టి ఆర్ మార్కెట్ యార్డులో నిర్వహించిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, రెవిన్యూ డివిజినల్ అధికారి షేక్ ఆయిషా తో కలసి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వచ్ఛ హి సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటిలోని చెత్తను రోడ్డుపై వేయకుండా తడి,పొడి చెత్తలను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలని, లేదా మునిసిపాలిటీ ఏర్పాటుచేసిన డస్ట్ బిన్ లలో వేసి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుటకు ప్రజలు సహకరించాలన్నారు. ప్రతి శుక్రవారం ఇంటిలో నీరు నిల్వఉన్న పాత్రలను,వస్తువులను శుభ్రంచెసి డ్రెట్కు డే పాటించి దోమల వృద్ధిని నివారించాలన్నారు. స్వచ్ఛ హి సేవా కార్యక్రమాలను చేపట్టిన ప్రాంతాల నిర్వహణలో ప్రజలు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టరు పిలుపునిచ్చారు. ఈ సంధర్భంగా శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ స్వచ్ఛ హి సేవా కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణెదల పవన్ కళ్యాణ్ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. జిల్లాలో ప్రతి వారం ఒక ప్రాంతంలో స్వచ్ఛ హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టరు నిర్ణయించారని, దానిలో భాగంగా ఈ రోజు ఎన్ టి ఆర్ మార్కెట్ యార్డులో పరిసరాలను శుభ్రం చేసే కార్యక్రమం చేపట్టడం జరిగిందని, చేపట్టిన ప్రతి కార్యక్రమాలను పూర్తిచేయాలని సంకల్పించినట్లు తెలిపారు. ఎన్ టి ఆర్ మార్కెట్ యార్డులో జిల్లా కలెక్టరు వారి సహకారంతో వాకింగు ట్రాకు, రెండు ఓపెన్ జిమ్ లను 15 లక్షల రూపాయలతో ఏర్పాటుకు ప్రతిపాదనలు చేస్తున్నట్లు మరియు అన్నమయ్య పార్కు సుందరీకరణ పనులు అనంతరం శారదా బండ్ ఆనుకొని పార్కు నిర్మాణం చేపట్టనున్నట్లు శాసనసభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, రెవిన్యూ డివిజినల్ అధికారి షేక్ ఆయిషా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ కేసులలో విచారణ పూర్తిచేయాలి

అనకాపల్లి ప్రతినిధి, అక్టోబరు 10, మేజర్న్యూస్:

ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ కేసులలో విచారణ త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణణ్ తెలిపారు. గురువారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మోనటరింగు కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ కేసులలో విచారణ త్వరితగతిన పూర్తిచేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పెండింగు కేసులపై సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ కేసులలో బాధితులకు నష్టపరిహారం పెండింగు బిల్లు చెల్లింపునకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.జిల్లా ఎస్.పి. ఎం. దీపిక మాట్లాడుతూ కమిటీ సభ్యులు తెలియజేసిన విషయాలపై చర్యలు తీసుకుంటామని, పౌర హక్కులు దినోత్సవాలకు కమిటీ సభ్యులకు సమాచారం అందిస్తామని తెలిపారు. సమావేశంలో ముందుగా జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికారత అధికారి కె. రాజేశ్వరి జిల్లా లో పెండింగుకేసులు వివరాలను తెలియజేసారు. గత సమావేశంలో చర్చించిన సమస్యలపై తీసుకున్న చర్యలను కేసులవారీగా తెలియజేసారు. విచారణలో 85కేసులు, పిటి కేసులు 293 పెండింగు ఉన్నాయని తెలిపారు. ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ కేసులలో బాధితులకు చెల్లించవలసిన పరిహారం 16 మందికి 21 లక్షలు రూపాయలు పెండింగుకలదన్నారు. కమిటీ సభ్యులు ఎం. అప్పలరాజు మాట్లాడుతూ కేసులపై తీసుకున్న చర్యలు రిపోర్టులను కమిటీ సభ్యులకు ముందుగా అందించాలని కోరారు. ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భారతీయ న్యాయ సంహిత సెక్షన్లపై ప్రజలకు అవగాహన కల్పించా లన్నారు. ఇతర సభ్యులు మాట్లాడుతూ ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ కేసులకు అవసరమైన కులధృవ పత్రాలను మంజూరు చేయాలన్నారు. కేసుల విషయమై పోలీసు స్టేషనుకు వెళ్లినపుడు కమిటీ సభ్యులకు తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. కళాశాలలలో డ్రగ్స్ వినియోగం పెరుగుతుందని, దానివలన విద్యార్థుల భవిష్యత్తు పాడవడమేకాకుండా, ఆడపిల్లలు బడిమానివేసే పరిస్థితులు నెలకొంటున్నాయని వాటిపై పోలీసు వారు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా ఎస్.పి. ఎం. దీపిక, జిల్లా రెవిన్యూ అధికారి బి. దయానిధి, రెవిన్యూ డివిజినల్ అధికార్లు వి వి రమణ, షేక్ ఆయిషా, డి.ఎస్.పి.లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రమణమూర్తి, డిఐపిఆర్ఓ. కె.ఇంద్రావతి, కమిటీ సభ్యులు ఎం. అప్పలరాజు, కె. అప్పారావు, జి. మరియమ్మ, కె.వెంకటరమణ, బి. అప్పారావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో పదివేల దోమతెరలు పంపిణీ

### -జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి, అక్టోబరు 10, మేజర్న్యూస్

జిల్లాలో ఉచితంగా పంపిణీ చేసిన దోమతెరలను సక్రమంగా వినియోగించుకొనేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణణ్ తెలిపారు. గురు వారం జిల్లా కలెక్టరు కార్యాలయం నుండి దోమతెరల పంపిణీ పై ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, మండల అభివృద్ధి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ( సి ఎస్ ఆర్) క్రింద వివిధ కంపెనీలు అందజేసిన పదివేల దోమతెరలను పి.వి.టి.జి. గ్రామాలలో2390, గిరిజన గ్రామాలలో 4287, ఇతరులకు 1168, వసతి గృహాలు,ఆశ్రమ పాఠశాలలకు 1443 చొప్పున పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 30 వేల దోమతెరల పంపిణీకై వివిధ పరిశ్రమల యాజమాన్యాలను కోరడం జరిగిందన్నారు. అందులో భాగంగా 10 వేల దోమ తెరలను బీసీ/ ఎస్సీ/ఎస్ టి/ హాస్టల్స్‌లో విద్యనభ్యసించే విద్యార్థులకు మరియు గిరిజన మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. పారిశ్రామికవేత్తలు సహకారంతో త్వరలో మరిన్ని దోమతెరలు పంపిణీ చేయడానికి చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నాగలక్ష్మి, డిఐపిఆర్ఓ కె.ఇంద్రావతి పాల్గొన్నారు.

## మామిడిలోవ హైవే వద్ద ఉల్లిపాయల లారీ బోల్తా

### చిన్నచిన్న గాయాలతో బయటపడ్డ డ్రైవర్

అనందపురం అక్టోబర్ 10 మేజర్ న్యూస్

మండలంలో మామిడిలోవ నేషనల్ హైవే వద్ద గురువారం ఉదయం 6:30 బెంగళూరు నుండి చెన్నై వెళ్తున్న ఉల్లిపాయలు లారీ అకస్మాత్తుగా బోల్తా పడింది. ఈ మేరకు అందిన సమాచారం మేరకు సబ్ ఇన్స్పెక్టర్ గంట్యాడ సంతోష్, ట్రాఫిక్ ఎస్ఐ పాపారావు ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ను క్లియర్ చేశారు, ఈ సంఘటనలో డ్రైవర్ కు చిన్న గాయాలు అవడంతో ఆసుపత్రిలు తరలించామని ట్రాఫిక్ కి ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు ఉన్నామని తెలిపారు.

## రతన్ టాటా మృతికి సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కొణతాల

అనకాపల్లి ప్రతినిధి ,అక్టోబర్ 10, మేజర్న్యూస్

ప్రముఖ పారిశ్రామికవేత్త టాటా సంస్థల అధినేత, పద్మవిభూషణ్ రతన్ టాటా మరణ వార్త భారత పారిశ్రామిక రంగానికి మాత్రమే కాకుండా దేశానికి కూడా తీరని లోటు అంటూ భారత దేశానికి ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ ఆ శిఖరానికి ఘన నివాళులు తెలిపిన మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ.

## దేవి విగ్రహంను దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే కొణతాల

అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 10, మేజర్న్యూస్:

మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ దుర్గా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా శతకంపట్టు దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో అమ్మవారిని గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కొణతాల రామకృష్ణని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తాతయ్య బాబుకి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ సీ.ఎం రమేష్

అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 10, మేజర్న్యూస్

విజయవాడ ఆటోనగర్‌లో ఏపీహెచ్సీ కార్యాలయంలో గురు వారం మధ్యాహ్నం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా అనకాపల్లి జిల్లా తెలుగ ుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు జిల్లా కూటమి నాయకుల సమక్షంలో బాధ్యతలు స్వీకరించిన సంద ర్భంగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్ దుశ్శలువ తో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాభినందనలు తెలి యజేశారు.కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా శాసనసభ్యులు, మరియు బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, విశాఖ జిల్లా టిడిపి అధ్యక్షులు గండి బాబ్జి మరియు జిల్లా కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు వంతెనపై స్వచ్ఛతే సేవ

అనకాపల్లి, అక్టోబర్ 10, మేజర్న్యూస్:

జిల్లా పంచాయతీ అధికారిణి శిరీష రాణి ఆదేశాల మేరకు మండలంలోని కొత్తూరు మేజర్ పంచాయతీ పరిధిలోని వంతెన పై గురువారం స్వచ్ఛతే సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనకాపల్లి డీఎల్పీఓ మూర్తి ఆధ్వర్యంలో ఎంపీడీఓ కేవి నరసింహారావు, ఈఓఆర్డి పీ వీ వీ సత్య ప్రసాద్ నేతృత్వంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణలో 30 కార్మికులు వంతెన పై పేరుకు పోయిన చెత్త,చేదారాలను, మట్టి, ఇసుక, రాయి పిక్కలను తొలగించి వంతెనను సర్వంగా సుందరంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు పంచాయతీ ఈఓ సుభాష్, రేబాక పంచాయతీ కార్యదర్శి వీ ఈశ్వరరావు, ఉడేరు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, తుమ్మపాల కార్యదర్శి సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు

కొయ్యూరు, అక్టోబర్ 10, మేజర్న్యూస్:

దేవి నవరాత్రులు సందర్భంగా కొయ్యూరులో వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో ఎనిమిదవ రోజు దుర్గాదేవి అవతారం లో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు ఘనంగా బతుకమ్మ బోనాలు కార్యక్రమంనిర్వహించారు. అలాగే గురువారం గవర్నమెంట్ హై స్కూల్ గ్రౌండ్లో పడిపూజ కార్యక్రమం మేడిపోయిన చిన్న సత్య దంపతులచే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భవానీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం వి.వి ప్రసాద్, అని శెట్టి చిరంజీవి, మాకాడ బాలరాజు,రాజశేఖర్ గాలి దేవుడు, వీరయ్య దొర తదితరులు పాల్గొన్నారు.

## బొంకుల దెబ్బ వద్ద అన్నదాన కార్యక్రమం

పరవాడ, అక్టోబరు 10, మేజర్న్యూస్:

అన్ని దానాల్లో కన్నా అన్నదానం మిన్న అని వైసిపి సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు అన్నారు గురువారం దేవీ నవరాత్రులలో భాగంగా స్థానిక బొంకుల దెబ్బ వద్ద ఏర్పాటుచేసిన దేవి విగ్రహం వద్ద ప్రత్యేక అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఇ అన్నదాన కార్యక్రమాన్ని పరవాడ ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చుక్క రాము నాయుడు , పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు గెడ్డం ఉమ, ఆర్ ఇ సి ఎస్ మాజీ చైర్మన్ చల్ల కనకరావు, గ్రామ పెద్దలు పైల పోతు నాయుడు, పైల రామ చంద్రరావు, వార్డు మెంబెర్లు వర్రీ పైడం నాయుడు, పైల హరీష్, వర్రీ లక్ష్మీ, నాయకులు పైల అప్పలనాయుడు, చీపురుపల్లి శ్రీనివాసరావు, పైల పైడం నాయుడు, గండి మహేష్, బొంకులదిబ్బ యూత్ సభ్యులు, వి.ఐ.పి బాయ్స్, నూకాంబిక యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేదీప్యమానంగా నవావర్ణ లక్షపుష్పార్చన

అక్కయ్యపాలెం, అక్టోబర్ 10, మేజర్న్యూస్:

పెద్దవాల్తేరు దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ కరక చెట్టు పోలమాంబ అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. గురువారం రోజు దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారు శ్రీ కనక దుర్గ దేవిగా దర్శనమిచ్చారు. పోలమాంబ అమ్మవారికి నవకళశ స్నపనం కుంకుమార్చనలు చండీ హోమం నిర్వహించడం జరిగినది. తదుపరి నవదుర్గలకు తొమ్మిది రకాల పుష్పాలతో లక్ష పుష్పార్చన ఘనంగా నిర్వహించడం జరిగింది. మంగళధ్వని వేదమంత్రాలతో ఆలయ అర్చకులు పై పూజాది కార్యక్రమాలు నిర్వహించగా ఉభయ దాతలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబుకి సన్నిహితులు సుభీభవ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ అధినేత పి. శంకర్ ధనలక్ష్మి దంపతలు లక్ష పుష్పాలకి దాతలు గా వ్యవహరించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సిరి డాన్స్ అకాడమీ విద్యార్థులు వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయి .ఆధ్యాత్మికవేత్త ఎం.వి రాజశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులందరికీ అర్చకులు తీర్థ ప్రసాదములు అందజేశారు వేడుకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కె గాయత్రి ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## నూతన మద్యం పాలసీతో రోడ్డున

### పడిన 15 వేలమంది యువత

కొయ్యూరు, అక్టోబర్ 10, మేజర్న్యూస్:

నూతన మద్యం పాలసీలో తమను కొంసాగించాలి, అని గత వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ మద్యం దుకాణం లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది. కూటమి ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.నూతన మద్యం అమ్మకాల విధానం లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ ఆదాయం,ప్రజల ఆరోగ్యం, ఆదాయం, దృష్టిలో పెట్టుకొని, గత ప్రభుత్వంప్రవేశపెట్టిన ప్రభుత్వ మద్యం అమ్మ కాల విధానాన్ని రద్దు చేస్తూ, టెండర్ల ద్వారా ప్రైవేట్ మద్యం పాత పాలసీ ప్రవేశపెట్టారు. కాగా ఇప్పటి వరకు ప్రభుత్వ మద్యం దుకాణం లో విధులు నిర్వహించే సిబ్బంది 15 వేలమంది యువత నిరుద్యోగులుగా రోడ్డున పడుతున్నారన్న విషయం గమనించకపోవడం దురదృష్టం.దీంతో నిరుద్యోగులందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్న ఎన్నికల్లో ఇచిన్న హామీలు నెరవేరక పోగా, నిరుద్యోగులు మరింత పెరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది. త్వరలో ప్రారంభించనున్న ప్రైవేట్ మద్యం షాపులలో తమను కొనసాగించీ తమ కుటుంబాలు రోడ్డున పడకుండా చర్యలు తీసుకోవాలని, ఇలా కొనసాగించడానికి తమకు అన్ని అర్హతలు ఉన్నాయని, ఇంకా గత ఐదు సంవత్సరాలనుండి ఈ శాపుల మీదే ఆధారపడి వేరే ఉద్యోగాలులకు కూడా ప్రయత్నం చేయలేదని వాపోయారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు ఆలోచన చేయాలని వారు కోరారు.

## మహిషాసుర మర్దినిగా నిదానందొడ్డి కామాక్షి దేవి అమ్మవారు

అనకాపల్లి, అక్టోబర్ 10, మేజర్న్యూస్:

స్థానిక నిదానందొడ్డిలో వేంచేసియున్న శ్రీ కామాక్షి దేవి దసరా నవరాత్రి మహోత్సవాలలో భాగంగా అమ్మవారు శ్రీ మహిషాసుర మర్దిని అవతారంలో గురువారం భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ మండపంలో భక్తులు కుంకుమ పూజలు నిర్వహించారు. శ్రీ కామాక్షి దేవి అమ్మవారి సారె ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహిళలు ఇంటి వద్ద తయారుచేసిన పిండివంటలను అమ్మవారికి సమర్పించి, సారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కోటిపల్లి శ్రీను, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు శొంఠ్యాణ సతీష్, కోశాధికారి ధవలేశ్వరం లక్ష్మణరావు, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కోటిపల్లి జేజిబాబు, ప్రధాన కార్యదర్శి కొమ్మోజు గోవిందరాజు, కోశాధికారి పొన్నాడ నరసింహాచారి, కన్వీనర్ పండూరు సత్యనారాయణ, ఉత్సవ కమిటీ కన్వీనర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు రీస్ అప్పలాచారి, పెదపాటి శ్రీను, శొంఠ్యాణ మల్లిబాబు, పొన్నాడ లక్ష్మణ్, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోట్ని వీధిలో దుర్గమ్మను దర్శించిన వైసిపి నేత మలసాల భరత్ కుమార్

అనకాపల్లి, అక్టోబర్ 10, మేజర్న్యూస్

దసరా నవరాత్రి మహోత్సవాలలో భాగంగా కోరుకొండ రాఘవ యూత్ ఆధ్వర్యంలో కోట్నివీధిలో గురువారం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా వైసీపీ నియోజవర్గ ఇన్చార్జ్ మలసాల భరత్ కుమార్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భారీ అన్న సమరాధాన్ని ప్రారంభించారు. ఆయనకు కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, మలసాల కుమార్ రాజా, పలక రాము, జాజుల రమేష్, గొంతుల శివశంకర్, కోరుకొండ అప్పల సూర్యారావు, అప్పికొండ రవిశంకర్, కోరుకొండ రమేష్, కోట్ని శ్రీనివాసరావు, సాయి విక్కీ గణేష్, రవితేజ, జెట్టి వాసు, కోరుకొండ రాఘవ యూత్, కోట్ని వీధి పంచాయతీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## సామాన్య ధరలకే ఉల్లి, టమోటా -కౌంటర్ ప్రారంభం చేసిన అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 10, మేజర్న్యూస్:

రాష్ట్రంలో పేద ప్రజలకు నిత్యవసర వస్తువులు అందుబాటు ధరలో ఉండేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. గురువారం సామాన్యులకు అందుబాటులో తక్కువ రేట్లకే ఉల్లిపాయలు, టమాటాలు అమ్మే కౌంటర్ ను మాజీ మంత్రి,ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొణతాల మాట్లాడుతూ సాధారణ ప్రజలు అందరకు అందుబాటులో వుండే విధంగా సామాన్య జీవనానికి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వరద సాయంపై రాజకీయం చేస్తారా

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

భీమునిపట్నం, అక్టోబర్ 10, మేజర్న్యూస్

విజయవాడ నగరంతో పాటు చుట్టుప్రక్కల గ్రామాలను వరదలు ముంచెత్తి కోలుకోలేని స్థితిలో ఉన్న ప్రజలకు అండగా ఉండవలసింది పోయి రాజకీయ విమర్శలు చేస్తారా? అని వైకాపా అధినేత జగన్ రెడ్డిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ప్రశ్నించారు. విజయవాడ వరద సాయంపై గంటా నూకరాజు మీడియాతో మాట్లాడారు. వరదలు వచ్చిన దగ్గరనుండి 10 రోజులుగా ప్రజలతో మమేకమై అధికార యంత్రాంగంతో కలసి రాత్రింబవళ్ళు కష్టపడి పనిచేసి బాధితులకు ఎంతో ధైర్యం నింపారని అన్నారు. భాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన సహాయ సహకారాల విషయంలో కేంద్రం కూడా సంతృప్తి వ్యక్తం చేసిందని అన్నారు. కానీ ఇక్కడ ఉన్న మీకు మాత్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన సేవలు కనబడవని అన్నారు. హడావుడిగా వచ్చి కోటి రూపాయలు సాయం ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టని జగన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వరద సాయంపై అసత్య ప్రచారం చేయడం తగదని అన్నారు. వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు 203.3కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తే, జగన్ రోత పత్రికలో రూ. 534 కోట్లు మింగేశారంటూ తప్పుడు రాతలు రాయడం సిగ్గుచేటని అన్నారు. ఒక కోటి పద్నాలుగు లక్షల భోజనం ప్యాకెట్లకు 54.5 కోట్లు ఖర్చు చేస్తే, రూ. 368 కోట్లు స్వాహ చేశారని పనికిమాలిన రాతలు రాశారని మండిపడ్డారు. వరద సాయంపై పనికిమాలిన రాతలు రాసి రాజకీయ పబ్బం గడుపుకోవాలన్న మీ దురహంకార ఆలోచనలకు హ్యాట్సాప్ అని అన్నారు. అధికారంలో ఉండగా సిద్ధం ప్లెక్సీలకు, సర్వే రాళ్లపై బొమ్మలకు, రంగులకు, సొంత పత్రికలో ప్రకటనలకు, విలాసాలకు, ప్రచార పిచ్చికి సుమారుగా రూ. 5 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన దేశం మొత్తం మీద ఏకైక తుగ్లక్ ముఖ్యమంత్రి జగన్ రెడ్డేనని అన్నారు. నేటివరకు తన సొంత నిధులతో వరద భాధితులకు ఒక్క వాటర్ బాటిల్ కూడా అందించని జగన్ రెడ్డి.. ఏ ముఖం పెట్టుకొని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నావో చెప్పాలని డిమాండ్ చేసారు. మాజీ ముఖ్యమంత్రివి అయికూడా కనీసం మానవత్వం లేకుండా రాజకీయ విమర్శలు చేయడం మానుకోవాలని గంటా నూకరాజు అన్నారు.

## సిపిఎం గోవిందరావుకు శ్రీరామమూర్తి పరామర్శ!!

పలాస//మందస //అక్టోబర్ 10, మేజర్న్యూస్:

శ్రీకాకుళం జిల్లా సిపిఎం కార్యదర్శి దుంపల గోవిందరావు కు కళింగ సంక్షేమ సేవా సంఘం జాతీయ గౌరవ అధ్యక్షులు బుడుమూరు శ్రీరామమూర్తి గురువారం పరామర్శించారు. బుధవారం గోవిందరావు మాతృమూర్తి మహాలక్ష్మి పరమప డించడం విదితమే. మహాలక్ష్మి అంత్యక్రియలు జరిగాయి. ఈసందర్భంగా శ్రీరామమూర్తి మాట్లాడుతూ మహాలక్ష్మి ఐదుగురు సంతానాన్ని, కుటుంబాన్ని వృద్ధిలోకి తేవడానికి కృషిచేసారన్నారు. ఈమె మంచి సామాజిక బాధ్యత కలిగిన వ్యక్తిగా అభివర్ణించారు. అందరితో ఇట్టే కలిసిపోయే సద్గుణవంతురాలన్నారు. బూర్జ వైస్.ఎంపీపీ, కళింగ నాయకులు బుడుమూరు సూర్యారావు మాట్లాడుతూ మహాలక్ష్మి ఇతరుల కష్టసుఖాల్లో తనవంతు సాయపడేవారన్నారు. ఈమె "వీరగున్నమ్మ" సినిమాలో నటించారన్నారు. కేజీఎఫ్ జాతీయ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త బి.వి.ఎస్.ఎన్.రాజు, ప్రముఖ దర్శకనిర్మాత గూన అప్పారావు, షేక్ శుభం, కిషోర్, స్పందన గోవిందరావు కుటుంబాన్ని పరామర్శించిన వారిలో వున్నారు.

## నూతన ఒరవడికి నాంది పలికిన పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

పలాస//మందస //అక్టోబర్ 10, మేజర్న్యూస్:

శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గంలో రోడ్ల జంగిల్ క్లియరెన్స్ కు స్వచ్ఛందంగా రావాలని మన పలాస మన బాధ్యత కార్యక్రమంతో పిలుపు కీ శ్రీకారం చుట్టిన పలాస ఎమ్మెల్యే పిలుపుకు గురువారం ఉదయం 6 గంటల నుండి భారీగా స్పందన స్వచ్ఛందంగా పార్టీలకు అతీతంగా జంగిల్ క్లియరెన్స్ పనుల్లో పాల్గొన్న ప్రజలు. పలాస నియోజకవర్గ తొలి శాసన సభ్యురాలు గౌతు శిరీష నిర్ణయంపై హర్షేతరేకాలు, అభినందించిన ప్రభుత్వ అధికారులు, నియోజవర్గం ప్రజానీకం.పలాసలో 2019 //2024 వైసీపీ ప్రభుత్వం పాలనలో పలాస నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదు దాచుకో దోచుకో తప్ప ప్రజానీకం అభివృద్ధి మాటే మర్చిపోయినా వైసిపి నాయకులు కానీ తెలుగుదేశం ప్రభుత్వం ప్రజాభివృద్ధి లక్ష్యంగా కంకణం కట్టుకొని ముందడుగు వేస్తూ శ్రీకారం చుట్టారు గ్రామ అభివృద్ధి తెలుగుదేశం పార్టీకే సాధ్యం పడుతుందని ఈ కార్యక్రమానికి ఉదాహరణ అని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు వైసిపి గత ఐదు సంవ త్సరాల నిర్లక్ష్యంపై ఆగ్రహం చేస్తున్న నియోజవర్గం ప్రజానీకం 500 కి.మీ రోడ్ల జంగిల్ క్లియరెన్స్ కు శ్రీకారం. కార్యక్ర మంలో పాల్గొన్న ఆర్ & బి డి.ఇ రామినాయుడు, ప్రభుత్వ అధికారులు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మన పూండిలో- మన పరిశుభ్రత

పలాస //మందస // అక్టోబర్ 10, మేజర్న్యూస్:

శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం పూండి - గోవిందపురం లో మదర్ థెరిస్సా సేవా సంస్థ ఆధ్వర్యంలో మన పలాస - మన బాధ్యత కార్యక్రమం గురువారం మదర్ థెరిస్సా సేవా సంస్థ అధ్యక్షులు పుచ్చ ఈశ్వరరావు మరియు ఉపాధ్యక్షులు కర్ని రమణ ఆధ్వర్యంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మన పలాస - మన బాధ్యత పిలుపుమేరకు మదర్ థెరిస్సా సేవా సంస్థ పూండి అధ్యక్షులు పుచ్చ ఈశ్వరరావు మరియు ఉపాధ్యక్షులు కర్ని రమణ ఆధ్వర్యంలో వజ్రపుకొత్తూరు మండలం పూండి - గోవిందపురం పంచాయితీ చేపలు మార్కెట్ నుండి రైల్వే గేట్ వరకు రోడ్డుకి ఇరువైపులా (సుమారు 1.5 కిలోమీటర్) ఉన్న పిచ్చి మొక్కలను, పొదలను, చెత్తాచెదారులను జెసిబితో క్లీన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీపాన గోపి, ఎస్ఎంసి కో ఆప్షన్ సభ్యులు విఘ్నేష్, శంకర్, వార్డ్ నెంబర్ గణేష్, టీడీపీ సీనియర్ నాయకులు తుంభనాథం, నారాయణ, మోహనరావు, కృష్ణార్జున టీం సభ్యులు సారథి, గోవింద, ప్రసాద్, మనోజ్, సాయి, రాజు, ధనుష్, సాయి మరియు పంచాయితీ, సచివాలయ సిబ్బంది, గ్రామ ద్వాకా మరియు ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హోమంలు

### భక్తులకు అన్నసమారాధన కార్యక్రమము- పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

గరుగుబిల్లి, అక్టోబర్ 10, మేజర్న్యూస్:

మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హోమంలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్రభాతసేవ, కాకడ హారతి, తదితరపూజ కార్యక్ర మాలు జరిగాయి. అదేవిధంగా శ్రీషిరిడి సాయిబాబాకు విశేష అర్చనలు అభిషేకములు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం ఆలయ ప్రాంగ ణంలో వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞయాగకర్త, అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో శ్రీఅనగా దేవి సహిత జైగురుదత్త హోమంలను నిర్వహించారు. అదే విధముగా ఈహోమములు చేయించు కోవడంవల్ల ఈతి బాధలు తొల గడంతో పాటు మనసులో కోరిన కోర్కెలు నెరవేరుతాయని తెలిపారు. ఆలయ అర్చకులు నల్లకాం తం శ్రీనువాసరావు శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హోమములను నిర్వహించ డం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈహోమంలు కార్యక్రమంలో పాల్గొన్న దంపతులకు దీక్షవస్త్రములను కమిటీ సభ్యులు అందజేశారు. అలాగే దాతలచే అన్నదానం కార్యక్రమంను నిర్వ హించడం జరిగిందని పేర్కొన్నారు. పూజా కార్యక్రమాల్లో రాజాం, వీరఘట్టం, సీతంపేట, బక్కుపేట, తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. ఈమేరకు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసా దంను అందజేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా పెద్దఎత్తున అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.

## ఈ13నుంచి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో పవిత్రోత్సవంలు

### తోటపల్లి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వి వి సూర్యనారాయణ వెల్లడి- ఏర్పాట్లు చేస్తున్న తోటపల్లి దేవస్థానం అధికారులు

గరుగుబిల్లి ,అక్టోబర్ 10, మేజర్న్యూస్:

ఉత్తరాంధ్రలో చిన తిరు పతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో 13వ తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు (పవిత్రోత్సవములు) నిర్వహించేం దుకు ఏర్పాట్లు చేస్తున్నామని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వి వి సూర్యనారాయణ తెలిపారు. ఈమేరకు తోటపల్లి శ్రీవెంకటే శ్వరస్వామి దేవస్థాన%శీ%లో గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. 12వతేదీ సాయం కాలం నుంచి బ్రహ్మోత్సవాలు కార్యక్రమానికి సంబంధించి పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని చెప్పారు. విశ్వక్సేనారాధన, పుణ్యా హవాచనం, ఉత్సవాంగీకారం, రుత్విక్ వరుణ, రక్షాబంధనం, అంకురారోపణ శ్రీకళ్యాణమండప పూజలు జరుగుతాయన్నారు. 13వతేదీ ఉదయం సుప్రభాతసేవ, బాలబోగం, మంగళాశాసనం, సాత్తుమురై, వాస్తు యోగేశ్వర మండలారాధనలు, విశేష హోమ ములు, తదితర పూజా కార్య క్రమాలు నిర్వహించడం జరుగు తుందని ఈవో సూర్యనారాయణ పేర్కొన్నారు. 15వ తేదీన బ్రహ్మోత్స వాలు ముగింపు సందర్భ%శీ%గా ఉదయం సుప్రభాతసేవ, బాలబోగం, చూర్ణోత్సవము, తదితర పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అనంతరం ఉదయం 9 గంటలకు పవిత్ర నాగావళి నదిలో శ్రీచక్ర తీర్థ స్నానములు కార్యక్రమ%శీ%ను ఆలయ ప్రధాన అర్చకులు వి వి అప్పలాచా ర్యులు ,వి వి శశిధర్, ఎం గోవర్ధన్, ఆధ్వర్యంలో జరుగుతాయని తెలి పారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉభయ దేవాలయాలకు పవిత్ర మాలికలను రావివలసకు చెందిన రంపా వెంకటరమణమూర్తి ప్రభా వతి, దంపతులు అందజేశారని పేర్కొన్నారు. అదేవిధంగా పూజా సామాగ్రి, మరియు ప్రసాదము, శ్రీ స్వామివారికి, అమ్మవార్లకు, మరి యు రుత్వికులకు దీక్ష వస్త్రములను కర్రి వీరిరెడ్డి సుధ దంపతులు, ఆవాల కన్నయ్య సింహాచలం దంపతులు, కిమిడి శ్రీరామ్మూర్తి భాగ్యరత్నం దంపతులు ,కోట మురళీధరరావు శారద దంపతులు, సమర్పించడం జరిగిందని ఈవో సూర్యనారాయణ చెప్పారు. బ్రహ్మో త్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా ప్రపంచ దృష్టి దినోత్సవము

పార్వతిపురం రూరల్, అక్టోబర్ 10, మేజర్న్యూస్:

జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యములో ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో నిర్వహించారు.నేత్ర వైద్య విభాగం , జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి పర్యవేక్షణలో నేత్ర వైద్యులు ప్రత్యేక నేత్ర వైద్య శిబిరాలు నిర్వహించి ,కంటి పరీక్షలు , దృష్టి దోషం వున్న వారికి కళ్ళద్దాలు కోసం మరియు కేటరాక్ట్, టెరిజియం, గ్లకోమా వున్నవారిని గుర్తించి మెరుగైన చికిత్సలు మరియు శస్త్ర చికిత్సలు కోసం సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రులకు పంపిస్తున్నట్లు తెలిపారు. వారికి ఉచిత రవాణా,భోజనం, మందులు, కళ్లజోళ్లు సౌకర్యాలు కల్పించి వారికి దృష్టి దోష నివారణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా అందత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సుకుమార్ మాట్లాడుతూ నేత్ర వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పలు సూచనలు చేశారు. అందత్వ నివారణ సంస్థ అధ్వర్యంలో లభించు నేత్ర వైద్య సేవలు వివరించారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

పాయకరావుపేట, అక్టోబర్ 10, మేజర్న్యూస్:

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని పాయకరావుపేట ఎంపీడీవో జయ ప్రకాశ్ రావు తెలిపారు.ఈ సందర్భంగా గురువారం పాయకరావుపేట పట్టణంలో రాజు గారి బీడు ప్రాంతంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ కార్యక్రమం ద్వారా పరిసరాలు పరిశుభ్రత సాధ్యపడుతుందని తెలిపారు. పరిసరాల పరిశుభ్రంగా ఉంచుతామని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్య క్రమంలో ఈ ఓ పి ఆర్ డి చంద్రశేఖర్,సూపరిండెంట్ రవి వర్మ,వార్డ్ మెంబర్ పెంకె గోవిందు,సచివాలయం సిబ్బంది,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అష్టమి పూజల్లో మాజీ డిప్యూటీ సీఎం

పార్వతిపురం రూరల్, అక్టోబర్ 10, మేజర్న్యూస్:

పట్టణంలోని రైల్వే గేటు వద్ద గల దుర్గ చెట్టు వద్ద శ్రీ విద్యా సర్వదేవి మంగళ పీఠం ఆధ్వర్యంలో జరుగుతున్న శరన్నవరాత్రి వేడుకల్లో రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం రాజన్న దొర పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం జరిగిన అష్టమి పూజలో ఆయన సతీసమేతంగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు హోమం నిర్వహించారు. పీఠం వ్యవస్థాపకులు మురపాక కాళిదాసు శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు ఈ పూజలు నిర్వహించారు. అనంతరం గోశాలను సందర్శించి మాట్లాడుతూ సనాతన ధర్మ యొక్క గొప్పతనాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఈ దసరా వేడుకలు రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## ఘనంగా జరుపుకుంటున్న శ్రీ దుర్గ దేవి శరన్నవరాత్రి మహోత్సములు

సీతమ్మధార, అక్టోబర్ 10, మేజర్న్యూస్:

సీతమ్మధార ఎం.ఎం.టి.సి. కోలని డి సి ఐ ఎల్ ఆఫీస్ ఎదురుగా శ్రీ శ్యామల నంద నాథ చారిట్రబుల్ ట్రస్ట్ పూజ శ్రీ శ్యామలానందనాథ స్వామీజీ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి గురువారం అష్టమీ ఉదయం 8-30 నిమిషాల నుండి 12 గంటల వరకు చండి, దుర్గాదేవి, ప్రత్యంగిరా హోమాలు మహా హారతి వేదిక పూజ, సాయంత్రం ఐదున్నర గంటల నుండి 8:30 నిమిషాల వరకు దేవి అభిషేకం, విశేష హారతి నివేదన, వేద దర్బారు సేవ, వేద ఆశీర్వచనం జరిగింది అని శ్రీ శ్యామలా నంద స్వామీజీ తెలియజేశారు ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## అన్నా క్యాంటీన్‌లో ఎమ్మెల్యే సతీమణి అనూష సేవలు

పార్వతిపురం రూరల్, అక్టోబర్ 10, మేజర్న్యూస్:

స్థానిక అన్న క్యాంటీన్ నిర్వహణ మూలంగా ఎందరో పేదల ఆకలి తీరుతుందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధిగా అన్నా క్యాంటీన్లను నిర్వహిస్తుందని, ఎక్కడా కూడా రుచి శుభ్రత విషయంలో రాజీ లేకుండా ముందుకు సాగుతూ ఉండడం హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్యే సతీమణి అనూష అన్నారు. గురువారం మే అన్న క్యాంటీన్ ను సందర్శించి, భోజన ఏర్పాట్లనుపరిశీలించారు. మహిళా సభ్యులతో కలిసి భోజనాలకు వచ్చిన వారికి వడ్డన చేసి సేవా కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. పేదలు కడుపునిండా భోజనం చేస్తుంటే ఎంతో ఆనందం కలిగిందని, ముఖ్యమంత్రి పేదల పెన్నిధి అని చెప్పేందుకు అన్న క్యాంటీన్ చక్కని ఉదాహరణ అని ఆమె పేర్కొన్నారు . ఐదు రూపాయలకే చక్కనైన రుచికరమైన కడుపునిండా భోజనం తింటున్న పేదల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని ఆమె అన్నారు. అన్నా క్యాంటీన్లో పేదలకు భోజనం వడ్డన చేస్తుంటే ఆ సంతృప్తి వెలకట్టలేనిదని ఆమె భావోద్వేగానికి లోనయ్యారు. ఆమెతోపాటు పలువురు మహిళా నాయకులు పాల్గొన్నారు.

## గొలుగొండలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

### పి.హెచ్.సి వైద్యాధికారి శ్యామ్ కుమార్

గొలుగొండ, అక్టోబర్ 10, మేజర్న్యూస్:

ప్రజలందరూ మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని గొలుగొండ ప్రాథమిక వైద్యాధికారి శ్యామ్ కుమార్ అన్నారు గురువారం గొలుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ శ్యాం కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉన్నప్పుడే ఎటువంటి ఒత్తిడిలు లేకుండా ఉంటారని ఆయన అన్నారు ఒత్తిలేని తగ్గించి ప్రజల్లో చైతన్యం పెంపొందించడం ముఖ్యం అన్నారు. వైద్యాధికారి కీర్తి హెల్త్ సూపర్వైజర్ నాయుడు ఏఎన్ఎం లు హెచ్ వి వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## మజ్జిగౌరమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే గురువారం

కురుపాం, అక్టోబర్ 10, మేజర్న్యూస్:

లరాయఘడ మజ్జిగౌరమ్మను దర్శించుకున్న కురుపాం ఎమ్మెల్యే గురువారం ఒడిషా రాష్ట్రం రాయఘడ జిల్లాలో వెలిసిన ప్రసిద్ధి గాంచిన మజ్జిగౌరమ్మ తల్లిని కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి బంధువులతో కలిసి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి నీ ఆలయ చైర్మన్, సిబ్బంది సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక దర్శనం కల్పించారు. గౌరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

## దేశానికి పంచాయతీ వ్యవస్థ ముఖ్యం: జడ్పీ సీఈవో

పార్వతిపురం రూరల్, అక్టోబర్ 10, మేజర్న్యూస్:

దేశాభివృద్ధిలో భాగమైన పంచాయతీ వ్యవస్థ ఎంతో కీలకమని అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీ బలోపేతానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నాయని జడ్పి సీఈఓ సత్యనారాయణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజులు పాటు జరిగిన శిక్షణ తరగతులు ముగింపులో ముఖ్యఅతిథిగా గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీలకు ప్రత్యేక గుర్తింపు ఉందని అలాగే ఎన్నికల్లో సర్పంచ్గా గెలిచిన వారికి ప్రభుత్వం ఎన్నో బాధ్యతలు అప్పగిస్తుందని ,పంచాయతీల బలోపేతానికి ప్రత్యేక నిధులు కూడా మంజూరు అవుతున్నాయని ప్రతి విషయంపై ఆయా సర్పంచ్లు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో రూపేష్ మాట్లాడుతూ ప్రతి పంచాయతీ అభివృద్ధి వైపు అడుగులు వేయాలని, ఆదయ వానరులను సమకూర్చుకోవాలన్నారు.

## గర్భిణీల్లో హైరిస్క్ ఆరోగ్య సమస్యలను సకాలంలో గుర్తించాలి

### జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహనరావు వెల్లడి- బిటివాడ పి హెచ్ సి ని పరిశీలించిన డాక్టర్ జగన్మోహనరావు- వైద్య సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందజేత

గరుగుబిల్లి, అక్టోబర్ 10, మేజర్న్యూస్

గర్భిణీల్లో హైరిస్క్ ఆరోగ్య సమస్యలను సకాలంలో గుర్తించాలని పార్వతీపురం మన్యం జిల్లా వైద్యారోగ్యశాఖ ప్రోగ్రాం అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహనరావు సూచించారు. ఈమేరకు వీరఘట్టం మండలం బిటివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నిర్వహించిన పిఎంఎస్ఎంఎ కార్యక్రమాన్ని పరిశీలించారు. గర్భిణీ లకు నిర్వహించిన ఆరోగ్య , తని ఖీలు, పరీక్షలను పరిశీలించి మాతాశిశు సంక్షేమ కార్డులను తనిఖీ చేశారు. ఎప్పటికప్పుడు వివరాలు నమోదు పూర్తి చేయాలన్నారు.ల్యాబ్ లో గర్భిణీ లకు చేప ట్టిన హీమోగ్లోబిన్, పరీక్షలను పరిశీలించగా రక్తహీనతగా గుర్తించిన వారికి ఐరన్ సుక్రోజ్ ఇంజక్షన్ లు వైద్య సిబ్బంది ఇస్తున్న తీరును పరిశీలించారు. గర్భిణీలతో మాట్లాడి వారికి క్షేత్ర స్థాయిలో అందుతున్న వైద్యసేవలపై అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రం నుండి అందజేస్తున్న పౌష్టికా హారాన్ని సద్వినియోగం చేసు కోవాలని డాక్టర్ జగన్మోహనరావు కోరారు. ప్రతీరోజు క్రమం తప్పకుండా ఐరన్, కాల్సియం మాత్రలు వేసు కోవాలన్నారు. అనంతరం డాక్టర్ జగన్మోహన రావు సిబ్బందితో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. పి హెచ్ సి లో ప్రసవాలు ఎక్కువగా జరిగేలా చూడాలన్నారు. హైరిస్క్ గర్భిణీలుపై ప్రత్యేక పర్య వేక్షణ చేస్తూ సురక్షిత ప్రసవమే ధ్యేయంగా కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు వైద్య శిబిరాలు, ఆరోగ్య సర్వే నిర్వహిస్తూ జ్వరాలు, డయేరియా తదితర సీజనల్ వ్యాదులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాదికారులు డాక్టర్ మానస, డాక్టర్ నితీషా, డెమో యోగీశ్వరరెడ్డి, సూపర్వైజర్స్ శ్రీనివాసరావు, ఇందిరాదేవి, లలిత కుమారి, చినబాబు వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి విద్య కోర్సులతోనే ఉపాధి

### దసరా సెలవుల్లో విద్యార్థులకు శిక్షణ

పార్వతిపురం రూరల్, అక్టోబర్ 10, మేజర్న్యూస్:

విద్యతోపాటు వృత్తి విద్య కోర్సులపై అవగాహన ఉన్నప్పుడే ప్రతి ఒక్కరికి అతి తక్కువ సమయంలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని శిక్షకులు జి సి డి వో భాను శ్రీనివాసరావు,ఐ.గౌరీ, అప్పలనాయుడు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మండలంలోని పెదగొండపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు వృత్తి విద్య కోర్సుల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. దసరా సెలవులు అయినప్పటికీ ఆసక్తి చూపిన విద్యార్థులకు ఈ శిక్షణ ఇస్తున్నారు .ప్రధానంగా మూడు అంశాల్లో శిక్షణ ఇస్తున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. బాలికలకు చేతి వృత్తి లో శిక్షణతో పాటు బాలురకు సెల్ఫోన్ రిపేరు, విద్యుత్ పనులు తదితరు వాటిపై పూర్తిగా శిక్షణ ఇస్తున్నారు. ఇలా శిక్షణ పొందిన వారికి భవిష్యత్తులో పరీక్షలను కేంద్ర ప్రభుత్వం నిర్వహించి ప్రత్యేక మార్కులను ఇస్తుంది. ఇవి భవిష్యత్తులో ఉన్నత చదువుల విషయంలో దోహదపడుతున్నాయని అధ్యాపకులు తెలిపారు.ఏదేమైనా సెలవు రోజుల్లో విద్యార్థులు వృధా చేయకుండా వృత్తి విద్యలో శిక్షణ పొందుతుండడం ఆనందంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జలాసనంలో దిట్ట.. సంతోష్!

### అంగవైకల్యాన్ని ఓడించిన ఆసక్తి- ఏకబిగిన నాలుగు గంటలు నీటిలో వెల్లకిలా- అబ్బురపరుస్తున్న కళా ప్రావీణ్యం- స్వీయసాధనతో సాధించిన మేటి

గుర్ల, అక్టోబర్ 10, మేజర్న్యూస్:

"సాధనచేయుమురా నరుడా సాధ్యముకానిది లేదురా" అన్న సినీ గీతరచయిత వాక్కులను ఆచరణలో చూపాడు ఓ యువకుడు. ఎవరివద్ద ఎటువంటి శిక్షణ పొందకుండానే స్వీయసాధనతో జలాసనంలో అబ్బురపరుస్తున్నాడు. నీటిలో వెల్లకిలా నాలుగు గంటలపాటు తేలియాడుతూ ఔరా..! అనిపిస్తున్నాడు. అతనే విజయనగరం జిల్లా గుర్ల మండలం గూడెం గ్రామానికి చెందిన శనపతి సంతోష్. పుట్టుకతో వికలాంగుడైన సంతోష్ కు చిన్నప్పటి నుంచి ఈత అంటే మహా సరదా. ఊర్లో చెరువులు, బావుల్లో స్నేహితులతో కలిసి గంటలకొద్దీ ఈత కొట్టేవాడు. క్రమంగా జలాసనం గురించి తెలుసుకున్న సంతోష్ దానిపై ఆసక్తి పెంచుకున్నాడు. పాటించాల్సిన మెళకువలపై కూడా ఎవరినీ సంప్రదించకుండా తనకుతానుగా బావుల్లో జలాసనం వేయడం మొదలుపెట్టాడు. ఐదు నిమిషాలతో మొదలైన జలాసనం ఇప్పుడు ఏకబిగిన నాలుగు గంటలు క్షణకాలం కూడా విరామం ఇవ్వకుండా, నిరంతరాయంగా కొనసాగించే స్థాయికి చేరిందంటే ఎలాంటివారైనా ఆశ్చర్యపోవాల్సిందే. ఇంతటి పట్టు ఎలా సాధ్యమైందని అడిగితే, చిరునవ్వే సమాధానమవుతుంది. నాలో అసక్తే నాతో ఇలా చేయిస్తోందని చెబుతుంటాడు. జలాసనానికి ముందుగా కొన్ని నిమిషాల పాటు ఈతకొట్టి, ఆ తర్వాత ఊపిరి బిగబట్టి నీటిలో వెల్లకిలా తేలియాడి జలాసనానికి ఉపక్రమించాక, తిరిగి విరమించేవరకు అచేతనంగా అలాగే ఉంటాడు. ఏ ఒక్క అవయవం లోనూ చలనం కనిపించదు. ఆ స్థితిలో చూసేవారెవరైనా మృతదేహంగా భావించి భయపడిన సందర్భాలు ఎన్నో! అంతెందుకు, ఆయన కుటుంబ సభ్యులు కూడా ఆందోళన చెందిన ఉదంతాలూ ఉన్నాయి. రహదారి అంచునున్న బావిలో సంతోష్ జలాసనంలో ఉన్న సమయంలో, ఆ రహదారి మీదుగా రాకపోకలు సాగించేవారు బావిలో మృతదేహం ఉందంటూ కేకలు పెట్టిన సందర్భాలు లేకపోలేదు. అసలు విషయం తెలిసాక నోళ్లు వెళ్ళబెట్టడమొకటే తక్కువ. ఈ కళను హాబీగా చేసుకున్న సంతోష్, చూపరుల కోరిక మేరకు తరచూ ప్రదర్శిస్తూనే ఉంటాడు. ఏదేమైనప్పటికీ, మారుమూల గ్రామంలో పుట్టి, అందునా వికలాంగుడు ఎవరివద్ద తర్ఫీదు లేకుండా స్వీయసాధనతో ఇంతటి ఘనతను పొందడం నిజంగా ఆశ్చర్యకరమే! ఇప్పటికే సామాజిక మాధ్యమాల ద్వారా ఎనలేని గుర్తింపు పొందిన సంతోష్ నాలుగు గంటల తన రికార్డును తానే తిరగరాసేందుకు సిద్ధమవుతున్నాడు. శిక్షణ ద్వారా జలాసనంలో ప్రావీణ్యం సంపాదించినవారందరికీ తాను ఏకలవ్య శిష్యుడినని వినమ్రంగా చెప్పే సంతోష్, ఈ కళలో మరింతగా రాణించాలని కోరుకుంటూ ఆల్ ది బెస్ట్ చెబుదామా మరి!

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

### - వైసిపి వైఫల్య పాలన కారణంగానే వినతులు వెల్లువెత్తుతున్నాయి- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం, అక్టోబర్ 10, మేజర్న్యూస్:

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారానికే అని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని తాసిల్దార్ కార్యాలయంలో రూరల్ మండలాల సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల